TIMES OF VARTHA (24-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/24/2024 5:22 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 24 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 54 | పేజీలు 09 | వెల : 6/-

పోలీసులూ తీరు మార్చుకోండి!

లేదంటే ఏపీలో అధికారులకు పట్టిన గతే..

ఖమ్మంలో 9 సీట్లిస్తే.. 3లక్షల ఎకరాలు ఎండబెడతారా?

రేవంత్ సర్కార్‌కు కూల్చడం తప్ప పూడ్చడం రాదా?:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను గమనించాలని, ఏడీజీ స్థాయి నుంచి పోలీసు శాఖలోని ఉన్నత అధికారులపై వేటు వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తే ఇక్కడి పోలీసులకూ ఏపీ పోలీసులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్రబీ పువ్వాడ అజయ్, సంద్ర వెంకటవీరయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. వరద బాధితులను పరామర్శించేందుకు ఖమ్మం వెళ్లిన తమపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడితే.. వారిని వదిలేసి, బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టడం సరికాదని చెప్పారు. ఏ పార్టీకీ అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. ప్రభుత్వానికి కొమ్ము కాస్తే.. భవిష్యత్తులో ఏపీలో మాదిరిగానే సస్పెన్షన్లు ఎదుర్కోవాల్సి వస్తుందని హరీశ్ హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో ప్రజలు 9 ఎమ్మెల్యే సీట్లిచ్చి, కాంగ్రెసకు అధికారం కట్టబెడితే.. వరదల్లో హెలికాప్టర్ ఏర్పాటు చేయకుండా 9 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు సాగర్‌లో నీరున్నా.. 3 లక్షల ఎకరాల్లో పంటలను ఎండ బెడతారా? అని ప్రశ్నించారు. కాంగ్రెసను గెలిపించడం ఖమ్మం ప్రజలకు శాపంగా మారిందన్నారు. సీఎం రేవంత్ నిర్లక్ష్యం, ముగ్గురు మంత్రుల సమన్వయ లోపం కారణంగా.. రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. 22 రోజుల నుంచి కాల్వ గండి పూడ్చడంలో

ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని దుయ్యబట్టారు. సాగర్ నీళ్లతో పనిలేకుండా సీతారామ ద్వారా ఖమ్మంలోని పలు ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేం చేస్తున్నారని నిలదీశారు.

భారత్‌లో క్లేడ్ 1 మంకీపాక్స్ తొలి కేసు నమోదు

న్యూఢిల్లీ: భారత్‌లో ప్రాణాంతక క్లేడ్ 1 బీ రకం మంకీపాక్స్ తొలికేసు నమోదైంది. ప్రపంచ ఆరోగ్య అత్యయిక స్థితికి దారి తీసిన క్లేడ్ 1 బీ రకంగా దీన్ని గుర్తించారు. కేరళ లోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తిలో ఈ వ్యాధి నిర్ధారణ అయినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. యూఏఈ నుంచి ఇటీవలనే ఆయన కేరళకు వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు చేయగా క్లేడ్1 గా నిర్ధారణ అయ్యింది. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను ప్రజా ఆరోగ్య అత్యయిక స్థితిగా గత నెల రెండోసారి ప్రకటించడానికి దారి తీసింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఎంపాక్స్ మొదటి కేసు ఢిల్లీలో బయటపడింది. హర్యానా లోని హిసార్‌కు చెందిన 26 ఏళ్ల యువకునిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించాయి. అతనిలో పశ్చిమాఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్2 రకం లక్షణాలు గుర్తించారు. అయితే దీని తీవ్రత తక్కువగా ఉన్నట్టు వైద్యులు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలన్నింటికీ ఒకే కార్డు

ఇక నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

ప్రతీ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు

ఇతర రాష్ట్రాల్లోని విధానాలపై అధ్యయనం చేయండి : సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డును ఇచ్చేందుకు ప్రభుత్వం యోచి స్తోంది. రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకే కార్డు ద్వారా అందించాలని నిర్ణయించింది. ఇదే అంశంపై సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజర య్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో రాజస్థాన్, హర్యానా, కర్నాటకల్లో ఇప్పటికే కార్డులిచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో వాటిపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై లోతైన పరిశీలన చేసి, ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ శాసనసభ నియోజక వర్గంలోని ఒక పట్టణాన్ని, గ్రామాన్ని ఎంచుకుని, అక్కడ పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించిన కార్యాచరణను ప్రారంభించాలని ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆయా కార్డులను రూపొందించాలని మార్గదర్శనం చేశారు. వాటితో లబ్దిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ప్రతీ కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్ ఉండాలనీ, అది దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడుతుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఆయా కుటుంబ సభ్యులు తమ కుటుంబాల్లో సభ్యుల కలయిక, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు కార్డును అప్‌డేట్ చేసుకునేలా కార్డుల్లో వెసులుబాటు కల్పించాలని అన్నారు. వాటి మానిటరింగ్‌కు జిల్లాల వారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలంటూ ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖరరెడ్డి, సంగీత సత్య నారాయణ, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

సన్నాలకు ఈ సీజన్ నుంచే రూ.500 బోనస్

సన్నం, దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు

అక్టోబరు మొదటివారం నుంచే ఖరీఫ్ ధాన్యం సేకరణ

జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ: మంత్రి ఉత్తమ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాచరణ ప్రణాళికను కూడా సిద్ధం చేసింది. వచ్చే జనవరి నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా సన్నబియ్యం పంపిణీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం.. ఈ సారి అక్టోబరు మొదటి వారం నుంచే ధాన్యం సేకరణను ప్రారంభించాలని భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 7,139 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఈ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 4,496 సెంటర్లు, స్వయం సహాయక సంఘాల

మిగతా 9లో..

ప్రమాదాల నివారణకు స్మార్ట్ రోడ్ టెక్నాలజీ

మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రపంచమంతటా అనుసరిస్తున్న అధునాతన రోడ్డు నిర్మాణ పద్ధతులను తెలంగాణలోనూ అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. స్మార్ట్ రోడ్ టెక్నాలజీ, ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఫ్యూచరిస్టిక్ ఆటొమేటెడ్ కన్‌స్ట్రక్షన్, ఐసీటీ వంటి అధునాతన పద్ధతులను రోడ్ల నిర్మాణంలో వినియోగించి రోడ్డు మరణాలను తగ్గిస్తామని అన్నారు. సచివాలయంలో సోమవారం ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నెలాఖరులోగా స్పష్టం చేయాలి

లేదంటే కార్యాచరణ ప్రకటిస్తాం

సర్పంచ్‌ల సంఘం జేఏసీ చైర్మన్ యాదయ్యగౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సర్పంచులకు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ చైర్మన్ యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టి పది నెలలైనా ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ అమరజ్యోతి వద్ద తెలంగాణ సర్పంచ్‌ల సంఘం నాయకులు నివాళులర్పించారు. అనంతరం అక్కడే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి

పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చామని, అయినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది సర్పంచులు అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నా సర్కారు కరుణించకపోవడం బాధాకరమని వాపోయారు. ఇప్పటికైనా బిల్లుల చెల్లింపుపై ఈ నెల 30లోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. తాము సొంత నిధులతో పనులు చేపట్టామని, ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని ఆశిస్తే ఇప్పటి వరకు రాలేదని, గ్రామాల అభివృద్ధి కోసం తాము ప్రయత్నిస్తే ప్రభుత్వం ఇలా చేయడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగయ్య, రాష్ట్ర నాయకులు కేసబోయిన మల్లయ్య, మేడబోయిన గణేశ్, నవీన్‌గౌడ్, సముద్రాల రమేశ్, ఎర్రగోగుల యశ్వంత్, బీరప్ప, పచ్చబోయిన రామకృష్ణ, మహిళా నేతలు చిన్నం లావణ్య, రెక్కల ఇంద్రాసత్తిరెడ్డి పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజావాణికి 97 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అదనపు ఎస్పీ బస్వారెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిర్లక్ష్యంతో పదికోట్ల నష్టం వాటిల్లింది

అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారు

జిల్లా ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ప్రైవేటు కార్పొరేట్లకు రిఫర్ చేస్తున్నారు

జీజీహెచ్ లో నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం స్పందించాలి

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ధర్నా, కలెక్టర్ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగానే సుమారు 10 కోట్ల రూపాయల నిధుల నష్టం వాటిలిందని, జీజీహెచ్ లో నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలు తరచూ జరుగుతున్నట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. జీజీహెచ్ ఆరోగ్యశ్రీ విభాగంలో ఉద్యోగుల నిర్లక్ష్యంతో సుమారు 10 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు జీజీహెచ్ కు రాకపోవడంతో ఎన్నో రకాల వైద్య సేవలు, పరికరాలు రోగులకు అందకుండా పోయాయన్నారు. బాధ్యులైన సిబ్బందిపై జీజీహెచ్ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. సరిపడా మందులు లేక, రోగులు ప్రైవేటు మెడికల్ షాపుల్లో మందులు కొనాల్సి వస్తుందన్నారు. రోగులకు, వారి అటెండర్‌కు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. లక్షలాది రూపాయల నిధులు లెక్కల్లో చూపిస్తున్నా అవి రోగులకు అందడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. చికిత్స కోసం వస్తున్న పేషంట్లను అక్కడి సిబ్బంది కార్పొరేటు, ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై జిల్లా అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలన్నారు. రోగులకు అన్ని రకాల చికిత్సలు అందించాలని, సరిపడా మందులు, నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బి. మురళి, టి. విఠల్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య, లలిత పి.డి.ఎస్.యు నాయకులు మహిపాల్, నసీర్, మణెమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నా ఖమ్మం కోసం నేను వరద బాధితులకు అండగా

శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఖమ్మం పట్టణం మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి చాలా గ్రామాలు భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించి కొట్టుకుపోవటంతో పాటు చాలామంది ప్రజలు తమ ఇళ్ళను మరియు ప్రాముఖ్యమైనటువంటి వివిధ రకమైనటువంటి డాక్యుమెంట్ పేపర్స్ ను కోల్పోవటం జరిగింది. మున్నేరు వరద బాధితులను ఆదుకునేందుకు" నా ఖమ్మం కోసం నేను "అనే కార్యక్రమంలో భాగంగా అన్ని వర్గాల ప్రజల బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా స్పందించి సాయాన్ని అందించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులను, మూడు క్వింటాల రైస్ బాగ్స్ నీ, 20 వేల రూపాయల చెక్కు ను ఖమ్మం కలెక్టరేట్ భవనంలో జాయింట్ కలెక్టర్ పొడి శెట్టి శ్రీజ కి ,దీక్ష రైనా కి,ఆర్. సన్యాసయ్యకి ,శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఫౌండర్ అయినటువంటి ఇనుకల దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కరస్పాండెంట్ వాహిని, తిరుపతి రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ రామారావు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం విరాళాలను అందించడం జరిగింది.

ఇంపాక్ట్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ అండ్ అవార్డు తీసుకున్న పుట్టపాక నుండి ఐతరాజు నరేష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండం మోటివేటర్ గంపా నాగేశ్వర్ సార్ ఆధ్వర్యంలో 30రోజులు ఆన్లైన్లో లో జరిగి, ఆఫ్ లైన్ హైదరాబాదులో మినర్వా గ్రాండ్ హొటల్ లో 2రోజులు మోటివటివేషనల్ స్పీకర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది. ఈ ప్రోగ్రాంలో బెస్ట్ మోటివేషనల్ స్పీకర్ టి టి టి డబ్ల్యూ ఎస్ 170 బ్యాచ్ లో 60 వివిధ జిల్లాల నుండి మంది పాల్గొనగా యాదద్రి జిల్లా నుండి ఐతరాజు నరేష్ కుమార్ , పుట్టపాక గ్రామం నుండి ఎన్నికకవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ స్ఫూర్తి ఫౌండేషన్ శ్యామ్ ,వెంకటేష్ ప్రముఖుల చేతుల మీదుగా సర్టిఫికెట్ అండ్ అవార్డు తీసుకున్నారు.

బ్రిడ్జి పైనుంచి కిందపడిన బస్సు ఆరుగురు మృతి

ముంబయి: మహారాష్ట్రలోని అమరావతి జిల్లా పరాట్వాడిధని రూట్‌లో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సెమదోహ ప్రాంతంలో మేల్‌ఘాట్ బ్రిడ్జి పైనుంచి బస్సు పడిపోవడంతో ఆరుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, ప్రభుత్వ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆరోగ్య కేంద్రాలకు తరలించామని అమరావతి కలెక్టర్ సౌరభ్ కటియార్ తెలిపారు. గాయపడిన వారిలో ముగ్గురిని పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చావ్లా ట్రావెల్స్ కంపెనీకి చెందిన బస్సుగా గుర్తించామని పోలీసులు తెలియజేశారు. బస్సు అదుపుతప్పి పడిపోయినట్టు గుర్తించామన్నారు.

పంచాయతీ సెక్రెటరీకి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

పాతర్ల పాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ పి రవీందర్ బదిలీపై వెళుతుండగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు కాంద్ర పిచ్చయ్య, బి ప్రసాద్, పంచాయితీ సెక్రటరీ ,గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థలోని సమస్యలు పరిష్కరించాల

ప్రభుత్వ ప్రతినిధిని కలిసిన లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవ్యవస్థలో జరుగుతున్నటువంటి అవకతవకలను నిర్మూలించి గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రతినిది మాజీ మంత్రి ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నీ లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి నేషనల్ న్యాయవాద సమత సమితి అధ్యక్షులు సీనియర్ హైకోర్టు న్యాయవాది పద్మా రావు వివేక్ వెంకటస్వామి గారికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ కోర్ట్ బార అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు మరియు పిపీలు ఏపీపీలు స్టాండింగ్ కౌన్సిల్స్ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగిందన్నారు అందులో ముఖ్యంగా 1. ప్రభుత్వం నియమించే ఏజీపీలు జీపీలు స్టాండింగ్ కౌన్సిల్స్ మరియు పిపిలు ఏపీపీలు లలో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయవ్యవస్థలో ప్రాధాన్యతను కల్పించాలన్నారు 2. క్యాడర్ పిపీలని ట్రాన్స్ఫర్ విషయంలో పోకల్ నాన్ పోకల్ నిబంధనలు పాటించి పీపీ అందరికీ సమాన న్యాయాన్ని చేకూర్చాలని ట్రాన్స్ఫర్స్ లో జరిగే అవకతవకలను నిర్మూలించాలన్నారు 3. జార□ండ్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన చట్టంలో న్యాయవాదులకు ఆరోగ్య భీమా మరియు పింఛన్ మరియు జూనియర్ న్యాయవాదులకు 5000 ఉపకార వేతనం ఇస్తున్నట్లే తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని తెలియజేశారు 4. న్యాయవాదులకు రక్షణ చట్టాలను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించి వృత్తి పరమైన భద్రతను కల్పించాలని సూచించారు. పై విషయాలన్నింటినీ ప్రభుత్వ ప్రతినిధి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సామాజిక న్యాయాన్ని పాటించడం కోసం మరియు రక్షణ చట్టాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గారితోనే చర్చించి సమస్యలన్నిటికీ పరిష్కారాన్ని చూస్తామని తెలియజేయడం జరిగిందని లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నరి స్వామి కురుమ తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహాలింగప్ప, వినోద్ కుమార్, గంగాదేవి రవీందర్, బీరయ్య, సామాజిక వేదిక నాయకులు శ్రీరామ్ ఎం .చంద్రశేఖర్, రామ ప్రతిజ్ఞ చారి అనేకమంది సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

పలు గ్రామాలలో పివిఆర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల పలు గ్రామాలలో, పివిఆర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకొన్నారు. సోమవారం మాక్లూర్ మండలంలో, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని, మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, మాక్లూర్ సొసైటీ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్, ఆధ్వర్యములో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. వల్లపూర్ పాఠశాలలో మాజీ సొసైటీ ఛైర్మెన్ దయాకర్ ఆధ్వరములో , విద్యార్థులకు పెన్నులు పెన్సల్స్ నోట్ బుక్స్, పండ్లు అందించారు, అలాగే మాధపూర్ పాఠలాలలో, మండలయువజన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విశాల్, యువనాయకులు ఇంద్రకిరణ్ ఆధ్వర్యములో, విద్యార్థులకు పండ్లు అందించారు.వీరంత వినయ్ రెడ్డి నూరేళ్లు సుకంగా ఆయురారోగ్యాలతో యుండి, రాజకీయంగా పెద్దపదవులు చేపట్టి, ప్రజలకు సేవచేయాలని కోరుకున్నారు. అలాగే సియం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మేల్లె సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో వీరితోపాటు, జిల్లా నాయకులు పీర్సింగ్ నాయక్ మండల వివిద గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసి లు,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ నాణ్యతపై వివాదం.. భక్తుల్లో ఆందోళన

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను విలేకరులతో మాట్లాడుతూ,భక్తులు ఎంతో ఆశీర్వాదంగా తీసుకునే తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యతపై తీవ్ర చర్చ జరుగుతోందని తెలిపారు.తిరుమల లడ్డూ కోసం వినియోగిస్తున్న నెయ్యి నాణ్యతా ప్రమాణాలు సరిగ్గా లేవని, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ల్యాబ్ ఇచ్చిన రిపోర్టులో దీని విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నదని వెల్లడించారు.రిపోర్టులో,ఈ నెయ్యి నాణ్యత శాతం తక్కువగా ఉన్నట్టు కనిపించిందని,దీనిలో కల్తీ పదార్థాలు ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.రిపోర్టు ప్రకారం,కల్తీ నెయ్యిలో ఇతర పదార్థాలు ఉండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్న విషయమని అర్చకులు తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని,న్యాయ నిపుణులతో చర్చించి తక్షణమే భక్తుల ఆందోళనలను తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల శ్రద్ధతో తిరుమల లడ్డూ ప్రసాదం తిరిగి నాణ్యతకు తీసుకురావాలి అని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

హైకోర్టుకు చేరిన మందమర్రి ఎన్నికల అంశం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మందమర్రి లో స్థానిక సంస్థల ఎన్నికలపై మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించి, రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం పిటిషన్ స్వీకరించిన హైకోర్టు దానిపై కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, మందమర్రి లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టులో మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి కి గత 30 సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుందని, రాష్ట్ర హైకోర్టులో ఈ అంశంపై సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 7, 1951లో రాష్ట్రపతి షెడ్యూల్ ప్రాంతాల జాబితా పార్ట్ బి విడుదల చేయడంతో నాటి హైదరాబాద్ రాష్ట్రం, అదిలాబాద్ జిల్లా, లక్షెట్టిపేట్ తాలుక లోని మందమర్రితో పాటు మరో 18 గ్రామాలను ఏజెన్సీ పరిధిలోకి చేర్చింది. మే 8, 1995న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మందమర్రి ని మున్సిపాలిటీగా ప్రకటి స్తూ, జీవో విడుదల చేసి, మే 29,1998న మున్సిపాలిటీకి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా, నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా అప్పటి మందమర్రి మాజీ సర్పంచ్ మద్ది రాంచందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జూన్ 19, 1998లో ఎన్నికలు నిలిచిపోయా యని, ఏప్రిల్ 5 2005న వాయిదాలకు ఎవరు హాజరు కాకపోవడంతో ఆ కేసు డిస్మిస్ చేయడం జరిగిందని వివరించారు.

మందమరి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న 2024న హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు

చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. గత 26 సంవత్సరాల తర్వాత ఎన్నికలపై మరోసారి హైకోర్టును ఆశ్రయించి, అడ్వకేట్ జెల్లా శ్రీకాంత్ పిటిషన్ దాఖలు చేయగా, సీనియర్ అడ్వకేట్ రవీందర్ రెడ్డి పిటిషన్ పై వాదనలు వినిపించారు. పిటిషన్ ను విచారణ స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ రాధే, జస్టిస్ శ్రీనివాస్ రావు తో కూడిన ద్విసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీలు జారీ చేసి, వివరణ ఇవ్వాలని రెండు వారాల గడువు విధించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు కస్తూరి శ్రీనాథ్ చారి, గంట రాకేష్, గుడికందుల రమేష్, మోసినేని అరుణ్, పాలమాకుల భీమ్సేన్, సోనాల్ శర్మ, బూబత్తుల శ్రీనివాస్, రామంచ తిరుపతి, పెద్ది భార్గవ్, వడ్డేపల్లి సాయికృష్ణ, మాయా శ్రీనివాస్, మేసినేని నగేష్, ముజాహిద్, సిద్దాని రాజయ్య లు పాల్గొన్నారు.

తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని కలిసిన

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం తెలంగాణ నూతన డైరీ చైర్మన్ గా నియమితులైన గుత్తా అమిత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబీసీ మండల చైర్మన్ గణం అంజయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుంచి మునుగోడు నియోజకవర్గం 57 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబీసీ మండల చైర్మన్ గణం అంజయ్య.వీటిలో చండూరు, చండూరు మున్సిపాలిటీ, గట్టుపల్,మర్రిగూడెం,నాంపల్లి, మునుగోడు, మండలాలకు 37 కోట్లు చౌటుప్పల్, నారాయణపురం, మండలాలకు 20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

తహసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన కోపూరి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి సోమవారం మండలలోని నిర్వహిస్తున్న గ్రీన్ వెస్ డే లో తిమినేనిపాలెం గ్రామానికి చెందిన 100 రైతులు తిమ్మినేనిపాలెం గ్రామంలోఉన్న చెరువు సుమారు 15 ఎకరాలు అక్రమనకు గురైనదని చింతకాని మండల తహసిల్దార్ ఏ. అనంతరాజుకి వినతిపత్రం అందజేసిన చింతకాని మండల మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఎస్.కె మదర్, కే బుచ్చిబాబు. రైతులు అందజేశారు.

మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రామకృష్ణాపురం విద్యార్థుల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లచ్చగూడెం లో ఈనెల 19 నుండి 21వ తేదీల్లో జరిగినటు వంటి మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రామకృష్ణాపురం విద్యార్థులు మొత్తం నాలుగు బహుమతులు గెలుచుకొని మంచి ప్రతిభ చూపటం జరిగింది. జూనియర్ గర్ల్స్ వాలీబాల్ మొదటి బహుమతి, జూనియర్ గర్ల్స్ ఖో ఖో రెండో బహుమతి, సీనియర్ బాయ్స్ ఖో ఖో రెండవ బహుమతి, సీనియర్ బాయ్స్ వాలీబాల్ రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి దేవి ,పాఠశాల సిబ్బంది రమేష్ , కృష్ణ రావు ,పాషా , వెంకయ్య, ఉపేందర్ రెడ్డి , గ్రామ పంచాయతీ సెక్రెటరీ మురళి స్పెషల్ ఆఫీసర్ శివమ్మ అభినందించారు. మండల స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ చూపి జోనల్ స్థాయి పోటీలకు 10 మంది క్రీడాకారులు ఎంపీక కావడం జరిగింది.

జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడిగా బొడ్ల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడిగా సోమవారం ఎల్లారెడ్డిలో పిట్లం గ్రామానికి చెందిన బొడ్ల బాలరాజ్ ప్రమాణం స్వీకారం చేశారు. అనంతరం కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు .అలాగే నూతనంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం కూడా పదవి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు బొడ్ల బాలరాజు మాట్లాడుతూ వైశ్యుల సంక్షేమం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వైశ్యులలో యువకులకు వ్యాపార ఉద్యోగ రంగాలలో రాణించడం కొరకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తామని ఆయన అన్నారు .ఆర్థికంగా వెనుకబడిన వైశ్య యువకులకు నైపుణ్య శిక్షణలను ఇప్పించి వారికి నచ్చిన రంగాలలో అభివృద్ధి చేయడం కొరకు తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి సంజయ్ ఆశయాలను కొనసాగించడం ప్రశంసనీయం

నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధర్మపురి సురేందర్

అట్టహాసంగా ప్రారంభమైన డిఎస్ మెమోరియల్ టోర్నమెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ ఆశయాలను కొనసాగించడం ప్రశంసనీయమని నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధర్మపురి సురేందర్ అన్నారు. నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక పాత కలెక్టరేట్ మైదానంలో ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల, కళాశాలల క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 27న ఆయన జన్మించాడని రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా ఆయన చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన డి. శ్రీనివాస్ అందరి గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా క్రీడల పట్ల ఆయనకు ఉన్న మక్కువను వివరిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో ఎన్నడూ వెనకాడ లేదని తెలిపారు. జిల్లా కేంద్రంలో తరచూ నిర్వహించే వివిధ స్థాయి క్రీడా పోటీల్లో హాజరై క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఆ తరుణంలోనే క్రీడారంగా అభివృద్ధి తోపాటు క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీని స్థాపించి ఎంతో మందికి ఆర్థిక ప్రోత్సాహం అందించాలని తెలిపారు. ఆ పరంపర కొనసాగుతూ అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన ఈ క్రీడల నిర్వహణ తీరును తిరిగి అటువంటి పూర్వ వైభవం తెచ్చేదిశగా సొసైటీ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ద్వారా క్రీడలను ప్రోత్సహించే విధంగా ఈ సాంప్రదాయం కొనసాగించే విధంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన డి. సాయిలు మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ఆలోచన మేరకు ఆయన సహకారంతో గత నెల రోజులుగా ఈ క్రీడా పోటీలో నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. డి. శ్రీనివాస్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా ఈ టోర్నమెంట్ను ప్రతిష్టాత్మకంగా

తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల వ్యాయామ ఉపాధ్యాయులను కలుపుకొని ఈ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని దృఢ సంకల్పంతో ఒక ప్రణాళిక ద్వారా ముందుకెళుతున్నట్లు తెలిపారు. అయితే ఈనెల 23 నుంచి 27 వరకు అంతర్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, ఖో ఖో క్రీడాంశాలలో పోటీలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు ఆయన వివరించారు. అయితే అనుకున్న దానికి మించి సుమారు 140 ఎంట్రీలు రావడం శుభ పరిణామం అన్నారు. ఇందులో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారునికి మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికను అనుసరిస్తూ రోజువారిగా క్రీడాంశాలను నిర్వహించి ఫైనల్ మ్యాచ్లో రన్నర్అప్ గా నిలిచిన జట్టుకు అదే రోజు ట్రోఫీలు బహుమతులు అందజేయబడతాయన్నారు. ఇక గెలుపొందిన విజేత జట్టుకు ఈనెల 27న జరిగే ధర్మపురి శ్రీనివాస్ జన్మదిన వేడుకల సందర్భంగా బహుమతుల ప్రధాన ఉత్సవం ఉంటుందన్నారు. ఈ ఐదు రోజులపాటు నిర్వహించే క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఆయన అందరిని కోరారు. దీనికి సహకరిస్తున్న సహకార బృందం, వ్యాయామ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అంతకుముందు గౌరవ అతిథిగా హాజరైన ధర్మపురి సురేందర్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థుల నుంచి లాంఛనంగా గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగమణి, నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ మేనేజర్ సురేష్ కుమార్, ఆకుల చిన్న రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వికలాంగులకు ప్రభుత్వం అందజేసిన ఇండ్ల స్థలాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం తమ స్థలాల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తే నివాసానికి అనుకూలంగా ఉంటుందని కోరుతూ ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన వికలాంగులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న 50మంది వికలాంగులకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇండ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలను అందజేసిందని,అక్కడ బోరుసైతం వేయించడం

జరిగిందన్నారు.కానీ అక్కడ విద్యుత్ సౌకర్యం లేక పోవడం వల్ల నివాసానికి యోగ్యంగా లేదని, దీనిపై విద్యుత్ అధికారులను సైతం కలసి విద్యుత్తు సరఫరా కు వినతులు చేయడం జరిగిందని దీనికై విద్యుత్ అధికారులు రూ. 5లక్షల 17వేలు కట్టాలని ఎస్టిమేషన్ వేశారని అయితే అంతమొత్తాన్ని తాము కట్టలేమని పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు తమకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజీ వికలాంగ సంఘ అధ్యక్షులు ఆర్ గంగాధర్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,కార్యదర్శి ఉప్పుమురళి, సహాయకార్యదర్శి ఎస్ సందీప్,బండారి సాయిలు,కే నర్సయ్య, సదావిజయ్, జమీల్ పాషా ,బైరయ్య ,స్వర్ణలత,సంఘసభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి : ఏఐకెఎంఎస్ నాయకుల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరిధాన్యం పంటల కోతలు ప్రారంభమైనందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎడపల్లి మండల ఏఐకెఎంఎస్ నాయకులు గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు.సోమవారం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐకెఎంఎస్ నాయకులు ఎడపల్లి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో వరిధాన్యం కోతలు ప్రారంభమైన తర్వాత ఆలస్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, దీంతో రైతులు తమ ధాన్యాన్ని తక్కువదరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని,ప్రస్తుతం భారీ వర్షాలు, చీడపీడల కారణంగా రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు నష్టం జరగకుండా ఉంటుందన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం క్వింటాలుకు రూ.3500 మద్దతుధర ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు కాశ రవి,శ్రీపతి మల్లేష్,సుదర్శన్, హన్మాండ్లు, వైద్యనాథ్, తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. ఈరోజు సాయంత్రం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ రెస్పాండ్ టైం ఎక్కువ సమయం పట్టకుండా చేరుకునే విధంగా పని చేయాలనీ అన్నారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు ఆరాతీశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%o% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వర్టికల్ లొ భాగంగా పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%హా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ సురేష్, మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, ,ఎస్సై ఝాన్సీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీ శక్తి బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తాహసిల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని స్త్రీ శక్తి బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తాహసిల్దార్ అనంతరాజు ,మాజీ ఎంపిపి కొపూరి పూర్ణయ్య, ఏ పి ఎం తిరుమలరావు పాల్గొన్నారు. త్వరగా పనులను పూర్తి చేయాలని తహశీల్దారు తెలియజేసినారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది.వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త-ఎర్రుపాలెం

ఎర్రుపాలెం మండల శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో మండల శాఖ అధ్యక్షులు శెట్టిపల్లి.సంగి రెడ్డి అధ్యక్షతన జరిగింది.ముందుగా మండల ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల.బాలకృష్ణ సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవం గా ఆమోదించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావొస్తున్న ఇచ్చిన హామీలు ఇంకా పెండింగ్ లో ఉండటం శోచనీయమని వెంటనే వారు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు.సుదీర్ఘకాలం అనంతరం 20,000 పైగా ఉపాధ్యాయ పదోన్నతులు ఇవ్వడం,పాఠశాలలకు ఉచిత విద్యుత్,స్కావెంజర్ లను మంజూరీ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎర్రుపాలెం మండలం లో 50 పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటం,25 పైన సింగల్ టీచర్స్ తో స్కూల్స్ నడవడం తో మండలం లో విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని ఆయన తెలిపారు .కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు నాయకులు కట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిందితులపై నిరంతరం నిఘా

కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిది

జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో కేసులు నమోదైన నిందితులపై నిరంతరం నిఘా ఉంటుందని కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని కాసీపేట మండలంలోని సోమాగూడెం, చొప్పరపల్లి, కాసీపేట, కోమటి చేను తదితర గ్రామాలలో సోమవారం కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో నార్కోటిక్ డాగ్ చే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాలతో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ల సూచనలతో గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తులను, గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని, నార్కోటిక్ డాగ్ తో వారి ఇండ్లు, పరిసర ప్రాంతాలు, అదేవిధంగా గంజాయి సేవించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. గంజాయి నిషేధిత పదార్థాల గురించి ప్రజలకు ఏమైనా సమాచారం తెలిసిన యెడల స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా గంజాయి కేసులో ఉన్న పాత నేరస్తులతో మాట్లాడుతూ, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మానగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్‌సంఘం అధ్యక్షులు ఎం.సాయి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సత్యనారాయణ గౌడ్ సంఘం యొక్క జమా ఖర్చులు చదివి వినిపించడం జరిగింది. పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలని రెండు లక్షల పైన ఉన్న రుణాలు ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని వర్షాకాలంలో వరి కొనుగోలు దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వాలని మరియు గవర్నమెంట్ ఇచ్చిన పట్టా భూములకు అప్పులు ఇవ్వాలని ఇప్పటివరకు రుణమాఫీ అయిన సభ్యులందరూ సంఘమునకు వచ్చి ఋణము తీసుకోవాలని పలు అంశాలపై తీర్మానించబడింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ వడగామ సాయిలు, డైరెక్టర్లు నలాల్ల సాయిలు, మల్కాగోని రామ గౌడ్, వడగామా దేవేందర్, దేవసోత్ రవిచంద్ర, మరియు మాజీ అధ్యక్షులు ఎన్ దేవేందర్ రెడ్డి, ఎం శ్రీకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అనిత పండరి, మరియు సంఘం సభ్యులు గ్రామ పెద్దలు సంఘం పరిధిలోనే రైతులందరూ మరియు సంఘం సిబ్బంది ఎం బాగారెడ్డి, కే ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

కేటీఆర్ తో సమావేశమైన బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ లోని తెలంగాణ భవనంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, ఇటీవల చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి విషయాలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో చర్చించడం జరిగిందని తెలిపారు. బాల్క సుమన్ రెండు, మూడు రోజుల్లో నియోజకవర్గంలో పర్యటించి, ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై చర్చించి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపి, వారిపై జరుగుతున్న దాడుల గురించి సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే విధంగా ఎలాంటి వ్యూహాలు అవలంబించాలో దిశ, నిర్దేశం సైతం చేయనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయిస్తున్న విషయాన్ని సైతం బాల్క సుమన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ బఢా నాయకులు అటు బిఆర్ఎస్ నాయకులను, ఇటు ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ, వారిని ఇబ్బంది పెడుతున్న విషయాలను సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా నమ్మించి మోసం చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో వైఫల్యం చెందిందని ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. కచ్చితంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ నాయకులకు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్తారని, అప్పటివరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా పరిస్థితులకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా నాయకుడు నడిపెల్లి విజిత్ రావు లు పాల్గొన్నారు.

గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో సోమవారం గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి హాజరై మార్గదర్శకం చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామసహాయకులకు శిక్షణ ఇచ్చి, గ్రామంలో ఏమైనా చిన్న చిన్న రిపేర్లు వస్తే వాటిని గ్రామ నాయకులు రిపేర్ చేసుకోవాలని, అలాగే గ్రామ ప్రజలకు సరఫరా చేసే మంచినీరు కలుషితం కాకుండా ప్రజలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో డ్రైనేజీ మీద కట్టిన అక్రమ నిర్మాణాలను రెండు రోజుల్లో తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. అక్రమ కట్టడాలతో తమ ఇళ్లల్లోకి డ్రైనేజీ నీళ్లు వస్తున్నాయని గత కొద్ది రోజులుగా భగత్ సింగ్ నగర్ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో సోమవారం మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాల మీద చర్యలు తీసుకొనే చర్యల్లో భాగంగా వాటిని తొలగించేందుకు సంసిద్ధం అయ్యారు. ఈ సమయంలో మార్కెట్ వ్యాపారులు, పలువురు నిర్మాణాలు తొలగించేందుకు రెండు రోజులు సమయం కావాలని కోరగా, రెండు రోజుల్లో నిర్మాణాలు తొలగించాల్సిందిగా సూచించారు. కాగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ సిబ్బంది సమాయత్తం పట్టణంలో సైతం హైడ్రా తరహాలో అక్రమ కట్టడాల నిర్మాణాలు తొలగించడం జరుగుతుందని పట్టణ వ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగింది. భగత్ సింగ్ నగర్ ప్రజలు మాట్లాడుతూ, గత రెండు వారాలుగా మార్కెట్ వెనకాల డ్రైనేజీ మీద కట్టిన అక్రమ కట్టడాలపై కాలనీవాసులు చేస్తున్న పోరాటానికి మున్సిపల్ సిబ్బంది సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, చర్యలను వాయిదా వేయడం పై ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నామన్నారు. రెండు రోజులు సమయం అడగడంతో రెండు రోజుల తర్వాత జరిగే కార్యక్రమం నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్ట ర్ కార్యాలయం చుట్టూ ముడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, బస్తీ వాసులు రాయబారపు కిరణ్, రసూల్, గంగన్న, జమాల్, వెంకన్న, సమిందర్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

వాస్తవ లాభాలపై 33 శాతం లాభాల వాటా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో వచ్చిన వాస్తవ లాభాలైన 4701 కోట్ల రూపాయల వాస్తవ లాభాలపై సింగరేణి కార్మికులకు 33 ఊ లాభాల వాటా చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టిబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ల ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఏరియాలోని కేకే ఓసిపి పై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేడిపల్లి సంపత్ పాల్గొనగా, కేకే 5 గని పై జే రవీందర్ లు పాల్గొని, నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరొకసారి లాభాల వాటాను పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్చ్ ఫాస్ట్ లో విజయ్ హై స్కూల్ కు ఫస్ట్ ప్రైజ్

ద్వితీయ స్థానంలో కేజీబీవీ బాల్కొండ స్కూల్

జడ్పీహెచ్ఎస్ కల్లడి, టీఎంఆర్ జూనియర్ కాలేజ్ లకు ప్రోత్సాహక బహుమతులు

నగదు, ట్రోఫీని బహుకరించిన మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిర్వహించిన క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో మార్చ్ ఫాస్ట్ లో అద్భుత ప్రదర్శన చేసిన విజయ్ హై స్కూల్ ప్రథమ స్థానం సాధించగా బాల్కొండ కేజీబీవీ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ మార్చ్ ఫాస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ నగర మాజీ మేయర్, నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ఫస్ట్ ప్రైజ్ విజేతకు ఐదువేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీని బహుకరించారు, అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన బాల్కొండ కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు మూడు వేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీని బహుకరించారు. అంతేకాకుండా కల్లడి జిల్లా పరిషత్ హై స్కూల్, టిఎమ్ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ నిజామాబాద్ గర్ల్స్ - 2 కు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. గత దశాబ్దికాలంగా క్రీడల నిర్వహణలో ఇంతటి ఆదరణ లభించలేదు. డి ఎస్ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా నిర్వహించిన అంతర్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల బాల బాలికల టోర్నమెంట్లో మొత్తం సుమారు 140 పాఠశాలలు పాల్గొంటుండగా అందులో నుంచి సుమారు 26 పాఠశాలలు మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్నాయి. మార్చ్ ఫాస్ట్ డ్రం బీట్ కి అనుగుణంగా పరేడ్ చేస్తూ దానికి తగినట్లుగా డ్రెస్ కోడ్ ధరించి అతిథులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఇందులో అద్భుత ప్రదర్శన చేసిన వారిని ప్రోత్సహిస్తూ నగదును అందజేశారు. అయితే ధర్మపురి శ్రీనివాస్ కు మార్చ్ ఫాస్ట్ అంటే చాలా ఇష్టమని, అందుకే ఈ మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ కనబరిచిన వారిని నగదు ప్రోత్సాహం అందజేయాలని సొసైటీ కమిటీ నిర్ణయించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ధర్మపురి సురేందర్, కార్యవర్గ సభ్యుడు డి. సాయిలు, ఫిజికల్ డైరెక్టర్లు టీ. విద్యాసాగర్ రెడ్డి, నాగమణి, సురేందర్, అమర్ వీర్ రెడ్డి, సాయిబాబు, సంతోష్ ఠాకూర్, శ్యామ్, సురేందర్, ప్రేమ్ కుమార్, మోహన్, ప్రసాద్, వెంకటేష్, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా 15 రోజుల పాటు జరిగే సేవా మహాజ్ఞాన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి రైల్వే స్టేషన్ లో ఉన్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్ర మోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవా మహాజ్ఞానం కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈరోజు నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవకార్యక్రమాలు నిర్వహించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

నిరుపేదలకు, నిస్సహాయులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ, తోచినంత సహాయం చేయడం జరుగుతుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. గడ్డం మహిపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మధుసూదన్ రెడ్డి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు లంబడి తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని తెలిపారు. వృత్తి రీత్యా డ్రైవర్ అయిన మధుసూదన్ రెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో అతని కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి కార్యక్రమానికి సహకరించిన గడ్డం మహిపాల్ రెడ్డికి అతని కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడంతో పాటు గడ్డం మహిపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు దిలీప్ సంజయ్ లు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల పై తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ కి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యాసంస్థలకు ఈటెక్నో, టెక్నో అనే తోక పేరుతో విద్యా హక్కు చట్టం నిబంధనలు ప్రకారం నడపటం నేరం కానీ శ్రీ చైతన్య విద్యాసంస్థలు యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని దాంతోపాటు విద్యార్థులకు స్కూల్ టైమింగ్ కాకుండా ఉదయం తొమ్మిది నుంచి రాత్రి 8 గంటల వరకు క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ర్యాంకుల పేరుతోటి మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గూపన్పల్లిలో గల శ్రీ చైతన్య పాఠశాలలో హాస్టల్ పర్మిషన్ లేకుండా హాస్టల్ నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, దాంతోపాటు విద్యాహక్కు చట్టం నిబంధనలు ప్రకారం విద్యార్థులకు క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోవడం దాంతోపాటు నేలకు ఒక టీచర్స్ మారడం ప్రిన్సిపాల్ మారడం విద్యార్థులకు దీని ద్వారా సబ్జెక్టు నైపుణ్యాన్ని కోల్పోతున్నారని అన్నారు. విద్యార్థులకు సరిపడా స్థానిక సౌకర్యాలు ఏమీ లేనందున వేలల్లో ఫీజు వసూలు చేస్తున్న పట్టించుకోకపోవడం, అదేవిధంగా విద్యాశాఖ అధికారులు వెంటనే శ్రీ చైతన్య విద్యాసంస్థల మీద చర్యలు తీసుకొని యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం, నగర సహాయ కార్యదర్శి నివిన్, నాయకులు సుధాకర్, టోకు, సంధ్య పాల్గొన్నారు.

లాభాలను ప్రక్కదారి పట్టిస్తున్న సింగరేణి యజమాన్యం

సమర్థిస్తున్న ఏఐటియుసి నాయకత్వం

ఎస్సీడబ్ల్యూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 సంవత్సరానికి గాను వచ్చిన నికర లాభము 4701 కోట్ల రూపాయలు కాగా దానిని మసిబూసి మారేడు కాయ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాలరీత్యా పెట్టుబడుల కోసమని 2289 కోట్ల రూపాయలు పక్కకు పెట్టి, మిగతా వాటిపై మాత్రమే 33 శాతం, కార్మికులకు లాభాలు వాటా ప్రకటించటం కార్మికులను మోసం చేయడమేనని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయుసీ నాయకులు చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమని ఆరోపించారు. గత అనేక సంవత్సరాలుగా నికర లాభం పై కార్మికులకు లాభాల వాటా ప్రకటిస్తామంటే ఈ సంవత్సరం ప్రతి కార్మికుడికి గత సంవత్సరం వచ్చిన లాభాల కంటే రెండు రెట్లు అధికంగా వచ్చేదని దానిని తగ్గించడానికి చేసిన కుట్రనే ఈ లాభాలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యజమాన్యానికి ఏఐటీయుసీ నాయకత్వం ఇలా అంటగాగటం సరైనది కాదని, కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని, గతంలో కంటే కార్మికులు వివేకులని అన్ని అంశాలను పరిగనిలోకి తీసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి, కంపెనీ పై ఒత్తిడి తీసుకొచ్చి, 4701 నికర లాభం పై 33 శాతం కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సందర్భంగా ఉన్నదని తెలిపారు. గత ప్రభుత్వము సింగరేణిని అన్ని విధాల ఆర్థికంగా నష్టం చేసిన విధానాలని ఇప్పటి ప్రభుత్వం సైతం అదేవిధంగా కొనసాగిస్తే కంపెనీ డబ్బును ఇష్టారాజ్యంగా వాడుకుంటే దానికి సింగరేణి యాజమాన్యం వత్తాసు పలికితే, సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని, కార్మికులందరూ మెలకువతో కంపెనీని కాపాడుకోవడం కొరకు సమయాత్తం కావలసిన అవసరమున్నదని పిలుపునిచ్చారు.

సిఐటియు కృషితోనే సెక్యూరిటీ గార్డులకు ఏరియర్స్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) కృషి ఫలితంగా జిల్లాలో సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని 135 మంది సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఏప్రిల్ 2021 లో చెల్లించవలసిన ఏరియాస్ ను యాజమాన్యం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఖాతాలో నేరుగా జమ చేసిందని సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్ లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కాంట్రాక్టర్ మారిండనే పేరుతో ఏప్రిల్ 2021లో 11 రోజుల ఏరియాస్ ను సెక్యూరిటీ గార్డులకు చెల్లించలేదని, దీనిపై సిఐటియు అనేకం మార్లు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడంతో సెంట్రల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్, మంచిర్యాల వద్ద కేసు వేయడం జరిగిందన్నారు. అనంతరం సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు రావాల్సిన ఏరియాస్ ను కార్మికుల ఖాతాలో సెప్టెంబర్ 20, 2024 న జమ చేసిందన్నారు. అదేవిధంగా ఆనాడు వేసిన కేసు ఫలితంగానే ఫ్రీ మెడికల్ వచ్చిందని, దీని ద్వారా మెడికల్ చేయించుకునే ప్రతి సెక్యూరిటీ గార్డుకు 2500 రూపాయలు మిగులుతుందని తెలిపారు. దీంతోపాటు సెక్యూరిటీ గార్డుల వివరాలను మొత్తం ఆన్లైన్ చేసి, రెగ్యులర్గా సింగరేణి ఆసుపత్రి పంపుతూ, వారికి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్మికులకు రావాల్సిన హక్కులు సాధించేందుకు సిఐటియు ఎంతటి పోరాటమైన నిర్వహించి, హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. ఏరియాస్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించిన ఏరియా సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ కు, ఇతర అధికారులకు, పర్సనల్ అధికారులకు, లేబర్ కమిషనర్ వద్ద కేసు వేసి గెలిపించిన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు లకు ప్రత్యేక ధన్యవాదాలు .

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

శ్రీవారి లడ్డు అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

గ్రామ గ్రామాన శ్రీవారి పవిత్ర గురించి చైతన్య తిరుపతి వరకు ఉద్యమం

ఢిల్లీలో పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద ధర్నా

ఆధ్యాత్మికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ మామిండ్ల రాజు గురుస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

యావత్ ప్రపంచం అంతా చూస్తున్న ఏకైక క్షేత్రం అయినటు వంటి పరమ పవిత్ర మైన తిరుమల తిరుపతి దేవస్థానం .కలి యుగ వైకుంఠంగా పేరున మహోన్నతమైన వైభవపేతమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో సాక్షాత్ శ్రీవారికి నివేదించే లడ్డు లో కల్తీ కావడం క్షమించరాని నేరమని ఆధ్యాత్మిక వేతసీనియర్ జర్నలిస్ట్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయ గౌరవ అధ్యక్షులు, అయ్యప్ప ఆలయ మాజీ అధ్యక్షులు మామిండ్ల రాజు గురు స్వామి ధ్వజమెత్తారు. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి ప్రసాదం యావత్ ప్రపంచమంతా సేవించే ఆ మహిమ అనిత లడ్డులో జంతు అవశేషాలు ఉన్న నెయ్యి కలపడం ఘోరమైన నేరమని అందరూ ఏకకంఠంతో స్పందించి ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ దుర్మార్గమైన చర్యల్లో వెనుక ఉండి నడిపించిన దుష్టశక్తులను ప్రత్యక్షంగా పరోక్షంగా కల్తీనెయ్యివాడినవారిని ఎంతటి వాడిన వదిలిపెట్టకుండా కేంద్ర ప్రభుత్వం స్పందించి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పరమ పవిత్రమైన శ్రీవారి లడ్డులో అపచారాన్ని పాల్పడ్డ ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ రంగులతో స్వార్థ పూరితమైన ప్రయోజనాలకు ఎవరైనా శిక్షలో ఉపేక్షిస్తేస హించబోమని తెలంగాణ నుంచి ఉద్యమం లేవదీస్తామన్నారు తెలంగాణ ప్రధాన ఉద్యమ కేంద్రమైన నిజాంబాద్ నుంచి తెలంగాణ జిల్లాలు తిరుగుతూ తిరుపతి వరకు గ్రామ గ్రామాన చైతన్యవంతం చేసి తిరుపతిలో పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేస్తామన్నారు చర్యల్లో ఏమాత్రం వెను కాడిన చూస్తూ ఊరుకున్నామని హెచ్చరించారు. తిరుపతి మహా క్షేత్రంలో సాధుసంతులతో ఆధ్యాత్మిక నేతలతో మహా సభ ను చేస్తామన్నారు. ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు స్పందించి ఎక్కడి వారు అక్కడ ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతున్నాం.తిరుపతి సభ తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేసి భారత ప్రధాని మోడీ కలుస్తామన్నారు. పరమ పవిత్రమైన శ్రీవారి క్షేత్రంలో జరుగుతున్న దుర్మార్గ నికృష్ట వ్యవహారాలను సైతం ఎండగట్టి తమ కలియుగదేవమైన వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రాన్ని కాపాడుకుంటామని వివరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి

కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసరాలను, కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా సోమవారం పట్టణంలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్క్ లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, సుమారు 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు సన్నాహక దశ, అక్టోబర్ 1 నుంచి 31 వరకు అమలు దశ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు ,కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా అటవీ శాఖ అధికారి రమణారెడ్డి, ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి, క్వాలిటీ అధికారి ప్రదీప్ కుమార్, ఈ అండ్ ఎం ఎస్ఈ ఈ కృష్ణారెడ్డి, ఏరియా డివైపిఎం ఆసిఫ్ లు పాల్గొన్నారు.

యంచలో నాలుగు కాళ్ళ వింత కోడిపిల్ల జననం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /నవీపేట్

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలో వింత చోటుచేసుకుంది.ఒక కోడి పిల్ల నాలుగు కాళ్లతో జన్మించింది.మండలంలోని యంచ గ్రామములో ఈవింత చోటుచేసుకుంది.యంచ గ్రామానికి చెందిన సాయిబాబా అనే వ్యక్తి ఇంట్లో ఒక కోడి పొదిగిన గుడ్లలో 7కోడి పిల్లలు జన్మించగా అందులో ఓకోడిపిల్ల వింతగా నాలుగు కాళ్లతో జన్మించింది.ఇది తెలిసిన గ్రామస్తులు ఆవింత కోడి పిల్లను చూడడానికి వెళుతున్నారు.ఓకోడి పిల్ల రెండు కాళ్ళతో కాకుండా నాలుగు కాళ్లతో జన్మించడమే కాకుండా బ్రతికే ఉండడంతో స్థానికులు వింతగా చూస్తున్నారు.జన్యుపరమైన లోపాలతో అప్పుడప్పుడు జీవాలు ఇలా జన్మనిస్తాయని పశువైద్యులు అంటున్నారు.ప్రస్తుతం కోడిపిల్ల ఆరోగ్యం నిలకడగా ఉందని చెబుతున్నారు.

పిడిఎస్‌యూ అర్ధశతాబ్ద సభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాబ్ద సభను విజయవంతం చేయాలని పి.డి ఎస్.యూ నాయకులు రవీందర్, దేవిక విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యూ అర్ధ శతాబ్ద సభ పోస్టర్స్ ను నిజామాబాద్ నగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి ఎస్.యూ నాయకులు మాట్లాడుతూ 1974 లో పి.డి.ఎస్.యూ ఏర్పడిందని, గత 50 ఏండ్ల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ కార్పొరేటికరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థి ఉద్యమంలో జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, రంగవల్లి, ఎందరో విద్యార్థి రత్నాలు బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించరని అన్నారు. వారి పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని , అక్టోబర్ 24న జరిగే పి.డి.ఎస్.యూ శతాబ్దోత్సవ సభను వేల సంఖ్యలో విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు రాకేష్, పాండు, నిరాజ్, రాము, సాయి, మహేష్, వికాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాలికల జట్టుకు రాష్ట్రస్థాయి సాఫ్టాల్ ఛాంపియన్షిప్

రన్నర్ అప్ గా నిలిచిన జిల్లా బాలుర జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్టాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. ఈనెల 21 నుండి 23 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో జరిగిన రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు అద్భుతమైన ఆట ప్రదర్శించి వరుస విజయాలతో దూసుకెళ్లింది. ఫైనల్ లో 10 - 0 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించి ఛాంపియన్లుగా నిలిచారు. అదేవిధంగా బాలుర జట్టు ఫైనల్ లో మెదక్ జట్టుపై జరిగిన మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఐదు ఇన్నింగ్స్ మ్యాచ్ లో 5 - 3 పరుగుల తేడాతో ఓటమించండి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. నవీన్ కుమార్ చేతుల మీదుగా ట్రోఫీలను అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జిల్లా జట్లను జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు నీరజ రెడ్డి, కే. సంగీతరావు, పవన్ కుమార్, రాజ్ కుమార్, సురేష్, నాగభూషణం, మధుసూదన్ ఎస్ గంగాధర్, రాజేందర్, భూపతి, సునీత, ప్రేమ, సుజాత, జోష్నా, లత, స్వప్న అభినందించారు. జిల్లా జట్లకు ఈ. నరేష్, ఎం. సుజాత, రాజ్ కుమార్, సెంథిల్, బులాబాయి కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కులకర్ణి సురేష్ బాబా

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా కులకర్ణి సురేష్బాబా నియమితుల య్యారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వర్నివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కులకర్ణిసురేష్బాబా,ఉపాధ్యక్షులుగా మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తిమీర కార్ లక్ష్మణ్, డైరెక్టర్లుగా నిమ్మలపూడి పుల్లాజీ, మెగావత్ సంతోష్, గౌరవరం రమేష్ గౌడ్, షేక్ అహ్మద్, వేములపల్లి సుధాకర్ రావు, షేక్ మహబూబ్, పార్వతీ ప్రవీణ్, బట్టు నాగయ్య, నర్సాడి గళ్ళ లావణ్య, వంగ సాయ గౌడ్, తల్లూరి మహేష్, ఓ రిక గంగాధర్లను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి, మాజీ డిసిసిబి అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుల కి కృతజ్ఞతలు, అభినందనలు, తెలియజేశారు.

ఆశాజనకంగా పిఎల్ఆర్ బోనస్ సాధించి తీరుతాం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు పర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ బోనస్) ఆశాజనకంగా సాధించి తీరుతామని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ , జేబీసీసీఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిఎల్ఆర్ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం సెప్టెంబర్ 29, 2024న న్యూఢిల్లీలోని కోలిండియా కార్యాల యం, స్కోప్ కాంప్లెక్స్, లూథి రోడ్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి బిఎంఎస్ తోపాటు సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ జాతీయ కార్మిక సంఘాల నేతలు, కోలిండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. గత సంవత్సరం బొగ్గు గని కార్మికులకు 85,500 పిఎల్ఆర్ బోనస్ చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం ఆశాజనకంగా బోనస్ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నేతలు సుధీర్ గురుడే, మజ్రుల్ అక్సు అన్సారీ, బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు పాల్గొన్నారు.

డీప్ బ్లూ ఏరోస్పేస్ రాకెట్ ప్రయోగం విఫలం

బీజింగ్: చైనాకు చెందిన డీప్ బ్లూ ఏరోస్పేస్ సంస్థ రీయూజబుల్ రాకెట్ కోసం చేసిన ప్రయోగం విఫలమైంది. ఆ సంస్థ అభివృద్ధి చేసిన నెబులా 1 రాకెట్‌కు వర్టికల్ టేకాఫ్, వర్టికల్ ల్యాండింగ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 11 లక్షాలతో వీటిని నిర్వహించగా, వాటిలో 10 విజయవంతమయ్యాయి. కానీ ఒకటి మాత్రం ల్యాండింగ్‌లో విఫలమైంది. తొలుత విజయవంతంగా గాల్లోకి ప్రయాణించిన రాకెట్ ల్యాండింగ్ ఫేజ్‌లో మాత్రం తడబడింది. నేలపై దిగడానికి కొన్ని క్షణాల ముందు అదుపు తప్పి పేలుడు సంభవించింది.

ఆరుబయటే వంటశాల

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు సౌకర్యాలు కరువయ్యాయి .మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు స్కూళ్లలో ఆరుబయటే అపరిశుభ్రమైన వాతావరణంలో వంటలు చేస్తున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. బాన్సువాడ మండలం కొత్త ఆదర్శ పాఠశాలను మూడు కోట్లతో 11 ఏళ్ల క్రితం నిర్మించారు. వంటగది నిర్మించడం మాత్రం మర్చిపోయారు. దీంతో చిన్న రేకుల షెడ్డులో అపరిశుభ్ర వాతావరణం లో వంటలు చేస్తున్నారు. వంట గదిలోకి కుక్కలు, పందులు, వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన నిర్వాణకు అవసర మగు అన్ని కనీస మౌలిక వస్తువులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

బదిలీపై వెళ్తున్న సిఐని సన్మానించిన బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నుండి బదిలీపై వెళ్తున్న అర్బన్ సిఐ కు సోమవారం శాలువాతో సన్మానించిన బిజెపి నాయకులు. బాన్సువాడ పట్టణానికి సేవలు అందించినందుకు అభినందనలు తెలుపు తూ పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాన్సువాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తృప్తి శివప్రసాద్, కోణాల గంగారెడ్డి, సాయి కిరణ్, అంజన్న, శంకర్ గౌడ్ ,పాశం భాస్కర్, గుడుగుట్ల అనిల్ కుమార్ తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సిఐ కి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణ సీఐ మున్నూరు కృష్ణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం మీడియేషన్ వాలంటీర్లు బాన్సువాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలంటీర్ అయ్యల సంతోష్ మాట్లాడుతూ మాకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు సీఐ అందించ రని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియేషన్ వాలంటీర్లు పుష్పవతి, రామకృష్ణారెడ్డి, హైమద్ హుస్సేన్, నాగులగామ సాయిబాబా గుప్తా, తదితరులు, పాల్గొన్నారు.

పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కల స్వేర విహారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో వీధి కుక్కలు స్వేరవిహారం చేస్తున్నాయి .పట్టణంలోని పలు వార్డుల్లో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బయటకు వెళ్లాలంటే చిన్నారులు, మహిళలు జంకె పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మిషన్ భగీరథ డీఈగా ఎర్ర శ్రీనివాస్‌కు పదోన్నతి

సన్మానించిన మండల అదనపు ఎంపీడీవో వెంకట సుబ్రమణ్య శాస్త్రి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల మిషన్ భగీరథ జేఈ గా పనిచేసిన ఎర్ర శ్రీనివాస్ మధిర డివిజన్ మిషన్ భగీరథ డీఈగా పదోన్నతి పొందారు. శ్రీనివాస్ ఇప్పటివరకు బోనకల్ మండలం మిషన్ భగీరథ జేఈగా పనిచేయడం జరిగింది. పదోన్నతి పొందిన శ్రీనివాసరావును సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 22 గ్రామపంచాయతీల మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల సిబ్బందికి అదనపు ఎంపీడీవో , డిఈ ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేతి పంపు ఎలా రిపేర్ చేయాలి పైప్ లైన్ ఏ విధంగా వేయాలి, మంచినీటి బోర్ మోటార్లపై అనుభవజ్ఞులైన వారితో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం మండల అదనపు ఎంపీడీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి,ఇరిగేషన్ ఏఈ కూరపాటి రాజేష్,పంచాయతీరాజ్ జేఈ నవీన్ ఆర్డబ్ల్యూ జేఈ చంద్రశేఖర్ రెడ్డి,మిషన్ భగీరథ సిబ్బంది ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ మండల పరిషత్ సిబ్బంది డిఈ ఎర్ర శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

29న పిఎల్ఆర్ బోనస్ పై సమావేశం

ఆహ్వానించిన కోలిండియా యాజమాన్యం యధావిధిగా లక్ష రూపాయలు డిమాండ్ చేయనున్న జాతీయ సంఘాలు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఢిల్లీలో సెప్టెంబర్ 29న కోల్ ఇండియా యాజమాన్యం స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ సంఘాలకు లేఖ రాయడం జరిగింది. ఈ సమావేశంలో పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు (పిఎల్ఆర్ బోనస్) పై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పిఎల్ఆర్ బోనస్ ను కోల్ ఇండియాలో దసరాకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తుండడంతో కోలిండియా కార్మికులతో పాటు సింగరేణి కార్మికుల సైతం ఎంత పెరుగుతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత పది సంవత్సరాలుగా బోనస్ పెరిగిన దానిని చూసుకుంటే దాదాపుగా ప్రతి సంవత్సరం 5000 వరకు సరాసరిగా పెరుగు తూ వచ్చింది. 2009లో అత్యల్పంగా 1650 పెరిగితే 2014, 2015, 2023 లో కార్మిక సంఘాలు యాజమాన్యంపై పట్టు సాధించి, 8500 వరకు పెంచి తీసుకురావడం జరిగింది.

కార్మికుల కష్టానికి దక్కనున్న ప్రతిఫలం

ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో కటిక చీకటిలో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు నింపతున్న బొగ్గు గని కార్మికులకు బోనస్ చట్టం ప్రకారం బోనస్ లభించనున్నది. బోనస్ చట్టం ప్రకారం కోలిండియా యాజమాన్యం అయిదు జాతీయ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, కోలిండియాలో దసరాకు ముందు అదేవిధంగా సింగరేణిలో దీపావళికి ముందు చెల్లించడం ఆనవాయితీగా తమ శ్రమకు ప్రతిఫలాన్ని అందుకుంటున్నారు. ఈసారి కాల్ ఇండియాలో లాభాలు భారీగానే వచ్చినందున జాతీయ సంఘాలు గత సంవత్సరం మాదిరిగానే పిఎల్ఆర్ బోనస్ లక్ష రూపాయలు డిమాండ్ చేస్తామని చెబుతున్నాయి. ఒకవైపు కార్మికులు తగ్గడం లాభాలు పెరగడం దృష్ట్యా చూస్తే గతంలో పెరిగిన దానిని లెక్కలోకి తీసుకుంటే ఈ సంవత్సరం 91 నుండి 93 వేల మధ్యలో పిఎల్ఆర్ బోనస్ లభించే అవకాశాలు ఉన్నట్లు ఒక అంచనాగా చెప్పవచ్చును. ఏది ఏమైనా జాతీయ సంఘాలు ఐక్యతతో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, ఎంత మేర సాధిస్తారో ఈ ఆదివారం రాత్రి వరకు తేలనుంది. సింగరేణిలో ప్రకటించిన లాభాల వాటా మాదిరి అయోమయానికి గురి చేయకుండా కచ్చితంగా ఎంత చెల్లిస్తారో తెలిసేలా తెలియజేయాలని కార్మికులు కోరుకుంటున్నారు. ఈ సమావేశానికి ఐదు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు, కోలిండియా, అనుబంధ బొగ్గు పరిశ్రమల ప్రతినిధులతో పాటు సింగరేణి నుండి డైరెక్టర్(పిఏ అండ్ డబ్ల్యూ) జి వెంకటేశ్వర్ రెడ్డి హాజరవుతున్నారు.

తగిన ప్రతిఫలం కోసం ఐక్యంగా ఒత్తిడి తెస్తాం

మంద నరసింహారావు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సెప్టెంబర్ 29న జర గనున్న సమావేశానికి సిఐటియు తరపున డిడి రామానందం పాల్గొంటారని, సంస్థకు వస్తున్న లాభాల దృష్ట్యా లక్ష రూపాయలు డిమాండ్ చేస్తా మని, కచ్చితంగా కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలాన్ని ఐక్యంగా అన్ని యూనియన్లు కలిసి, యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, గత సంవత్సరం కంటే పెంచి సాధిస్తాం.

సంవత్సరం	బోనస్
2007	6000
2008	8350
2009	10000
2010	15000
2011	21000
2012	26500
2013	31500
2014	40000
2015	48500
2016	54000
2017	57000
2018	60500
2019	64700
2020	68500
2021	72500
2022	76500
2023	85000
2024	?

జిపి కార్మికుల వేతనాలు చెల్లించాలని ఎంపీఓకు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత ఎనిమిది నెలలుగా తమకు వేతనాలు చెల్లించకపోవడంతో తాము ఇబ్బందులు పడుతు న్నామని,వెంటనే తమకు వేతనాలు చెల్లించాలని ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం ఎడపల్లి ఎంపీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పోచారం గ్రామ పంచాయతీలో కార్మికులుగా పనిచేస్తున్న తమకు గత8 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు.ఇటీవల 2నెలల జీతాలు ప్రభుత్వం పంచాయతీ అకౌంట్ లో బదిలీ చేసినా ప్రత్యేక అధికారి లేకపోవడంతో అవి అలాగే ఉ ండిపోయాయని తమకు చెల్లించేవారే లేరన్నారు. ఎడపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ పోచారం గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్నాడని ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యాడని, దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన వేతనాల నిధులు కార్మికులకు ఇచ్చేవారులేక తాము ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు.ఇకనైనా వెంటనే ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి తమ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తాడేం నవీన్, గోపి, యశ్వంత్, బాబన్న, తదితరులు ఉన్నారు.

శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృత స్తాయి సమావేశం...

బీఆర్ ఎస్ నా యకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరు కాగలరు

మాధవరం రంగారావు మాజీ కార్పొరేటర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేయునది . మంగళవారం, 24/09/2024 ఉదయం 10.30 నిమిషాలకి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్‌లో శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృత స్తాయి సమావేశం ఉన్నది. కావున ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో ఉదయం 10.30 గంటలకు బిఆర్ఎస్ భవన్ కు రాగలరని కోరుతున్నాము.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మార్కెట్ యర్డులో పనిచేసే కార్మికులకు దసరా కానుకగా హమాలీ, దడ్వాయి, స్వీపర్లకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్.సుమారు 388మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీని సుందర నగరంగా తీర్చిదిద్దుతానని మార్కెట్లో పనిచేసే ప్రతి కార్మికునికి ప్రమాదవశాత్తు భీమా 5లక్షల రూపాయలు హెల్త్ కార్డు అందజేస్తానని తెలిపారు.మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్,మండల తహశీల్దార్ హరిప్రసాద్ పాల్గొన్నారు. తిరుమల హిల్స్ లోని బతుకమ్మ ఘాటును పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఇరు కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు,మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,మూల అశోక్ రెడ్డి, సంకేపల్లి నరసింహారెడ్డి,గిలకత్తుల ప్రియలత రాము గౌడ్,బత్తుల శ్రీను,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పేరాల వీరేష్,జిమ్మిలాల్,కందుకూరి లక్ష్మయ్య,ఫత్తేపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

సెప్టెంబర్ 23న బ్లాక్ డే సందర్భంగా..

కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో బాలానగర్ రోడ్ లో కార్మికులతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బ్లాక్ డే సందర్భంగా ప్లే కార్డులు పట్టుకోని నిరసన చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు బిఎన్ సుదర్శన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మికులను తుంగలోకి తొక్కి, యాజమాన్యాలు దోచుకునే విధంగా చట్టాలను చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు , చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కొస్తున్నది అని ప్రశ్నించారు. కార్మికులను యాజమాన్యాలు వారికి నచ్చినప్పుడు కార్మికులను తొలిగించేలా చట్టం చేయడం అంటేనే కేంద్ర బీజేపీ కీ కార్మికుల పై ఉన్న ప్రేమ కనిపిస్తుంది అని అన్నారు. కార్మికుల జీవితాలను చీకట్లో జీవించేలా తెస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని సీఐటీయూ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. కార్మికులకు కనీస వేతనాలు 26,000రూ ఇవ్వాలని ఎన్నో సం. లను నుండి కార్మిక వర్గం పోరాటాలు చేస్తున్న పట్టించుకోకుండా వంటెద్దు పోకడతో పోతుంది అని తప్పకుండా కార్మికులు, ప్రజలు తప్పకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కీ బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ కార్యదర్శి మల్లేశ్,కార్మికులు లక్ష్మీ, నవణిత, సుగుణ, సబితా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి ఇన్చార్జి దీపదాస్ మున్షిని మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ నేతలు

మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలి : తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

టిపిసిసి ఇంచార్జి దీపదాస్ మున్షిని గాంధీభవన్లో సోమవారం మధ్యాహ్నం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కూకట్ పల్లి వాస్తవ్యులు, టిపిసిసి ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ, జంగయ్య కుమార్, టింకు పైల్వాన్, అవినాష్, శ్రీకాంత్ తదితరులు కలవడం జరిగింది, ఈ సందర్భంగా బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు, బీసీలలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, ఈ మేరకు టిపిసిసి ఇన్చార్జి దీపదాస్ మున్షికి విజ్ఞప్తి చేశారు, బీసీలలో అత్యధిక జన బలం కలిగిన మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం దురదృష్టకరమని త్వరలో తీసుకుపోయే మంత్రివర్గం లో మున్నూరు కాపులకు అవకాశం కల్పించాలన్నారు, అదేవిధంగా ప్రభుత్వం నియమించబోయే నామినేటెడ్ పదవుల్లో మున్నూరు కాపుల జనాభా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని దీపదాస్ మున్షిని కోరడం జరిగింది..

అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా చర్యలు శూన్యం...

పాపిరెడ్డి నగర్ లో అక్రమ వాటర్ ప్లాంట్ ను తక్షణమే తొలగించాలని డిప్యూటీ కలెక్టర్ కు చంద్రారెడ్డి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్ల ను తక్షణమే తొలగించాల ంటూ సోమవారం పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ చంద్రావతిని కలిసి వినతినందిస్తూ విజ్ఞప్తి చేయడంతో పాటుగా ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు . అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా నిత్యం లక్షల లీటర్ల తోడేస్తూ మౌలిక వనరులకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇదే విషయం పలుమార్లు సంబంధిత విభాగాల అధికారులకు వినతుల అందించి సమస్యను పరిష్కరించాలని విన్నవించినా అధికారులు మాత్రం వాటర్ ప్లాంట్ లపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కు కూకట్పల్లి మండల తహసిల్దార్ కు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా వాటర్ ప్లాంట్లను తొలగించడంలో విఫలమవుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పలువురు సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల పక్షాన నిలబడడంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఆడింది ఆటగా పాడింది పాటగా నిత్యం లక్షల లీటర్లతో వ్యాపారం చేస్తున్నారు ఒక్క పాపిరెడ్డి నగర్ లోనే సుమారు ఐదు వాటర్ ప్లాంట్ లు యెదేచ్ఛగా కొనసాగుతున్నాయి. రోడ్ నెం.15 బ్లాక్ బి, సి, రోడ్ నెం.16 బ్లాక్ సి తో పాటుగా రోడ్ నెంబర్ 01, బ్లాక్ సిలో మరో వాటర్ ప్లాంట్ అక్రమంగా నడిపిస్తున్నారు. తహసిల్దార్ ఆదేశాలతో ఆర్ఐ వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి పరికరాలను ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకు వెళ్లిన మరుసటి రోజు సీజీలను తొలగించి సైతం వాటర్ ప్లాంట్లను కొనసాగిస్తున్నారంటే ప్లాంట్లు నిర్వాహకులు ఏ మేర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారో అర్థమవుతుంది. ఇందులో ఒక హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా సీజీలను తొలగించి ప్లాంట్లను నిర్వహిస్తున్న నిర్వాహకులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదీగాక వారికి పూర్తిస్థాయిలో సహకరించడంతో ప్రజలకు చెందాల్సిన మౌలిక వనరులు (భూగర్భ జలాలు) అడుగంటి పోతున్నాయి. నిత్యం బస్తీలో నీటి సమస్యలు పెరుగుతూనే ఉన్నాయని డిప్యూటీ కలెక్టర్ చంద్రావతికి వివరించారు కార్యక్రమంలో బస్తీ నేతలు కె.వి రాజు , భగవంత రెడ్డి , మొగుళ్ల కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...

కూకట్పల్లి ఇంచార్జి బండి రమేష్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి శాలువా కప్పి పూలబోకై అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి , జి వి ఆర్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబెర్స్ ఫణింద్ర కుమార్, దేవ సహాయం రవి, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి,కనకయ్య ముదిరాజ్, నితీష్ గౌడ్, మొయిజ్, రాజు ముదిరాజ్, మనీ,శ్రీకాంత్ గుప్తా, దగడ్ రాజు, సోను, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కుమ్ము బాబురావు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రమాదాల నివారణకు స్మార్ట్ రోడ్ టెక్నాలజీ

తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి ప్రపంచబ్యాంకు సహకారంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక అత్యంత ప్రమాదకరంగా ఉన్న హైవేలపై ట్రామాకేర్ సెంటర్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని, ఇప్పటికే హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై ట్రామాకేర్ సెంటర్ నిర్మాణంలో ఉన్నదని తెలిపారు. ప్రపంచబ్యాంక్ రవాణారంగ ప్రధాన అధికారి రీనూ అనుజా తమ బ్యాంక్ సహకారంతో అమలవుతున్న రోడ్డు నిర్మాణాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆర్అండ్బీ శాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఈఎన్సీ మధుసూధన్రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్లోని అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై అధికారులు, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని అదేవిధంగా డ్రైనేజ్ రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్లు సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం , తిరుపతి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వరులూ, సుశీలు కుమార్ యాదవ దేవేందర్ , మహేందర్, జిహెచ్ఎంసి డి .ఈ, వాటర్ వర్క్స్ వి. ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు

సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్న హైడ్రాను విత్ డ్రా చేసుకోవాలి

వడ్డేపల్లి రాజేశ్వరరావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నల్ల చెరువు లో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా ఘటన స్థలానికి వచ్చిన స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ వడ్డేపల్లి రాజేశ్వరరావు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండీ ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నటువంటి మధ్యతరగతి ప్రజలను కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా వారికి సంబంధించి నటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేయడంతో పాటు వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్యలు చాలా దుర్మార్గంమని, సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని తెలియజేశారు, బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్కనపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవే పైన ఏర్పాటు చేసే ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ తిరుమలగిరిలో ఫ్లైఓవర్ నిర్మించిన మూలంగా అభివృద్ధి ఆగిపోయి సుమారు 500 కుటుంబాలు రోడ్డున పడతాయని వారన్నారు. కేవలం తమ కుటుంబాలను సాకటం కోసం చిరు వ్యాపారులు వ్యాపారులు తమ షాపులలో లక్షలాది రూపాయలు పెట్టి సరుకులను కొనుగోలు చేసి చేసిన అప్పులు తీరక ఇప్పటికే అప్పుల ఊపులో కోరుకుపోతున్నారనీ అన్నారు. తిరుమలగిరిలో నిర్మించడం మూలంగా వీరందరూ రోడ్డున పడి ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరుమలగిరిలో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను పణంగా పెట్టైనా అడ్డుకుంటామన్నారు. తెలంగాణ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే ఎంతోమంది జీవితాలు అండర్ పాస్ నిర్మించడం వల్ల అంధకారమైపోతాయని చెప్పారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. సూర్యాపేట-జనగాం, వలిగొండ-తొర్రూర్ రోడ్డు కు ఇరు ప్రక్కల ఎంతోమంది చిరు వ్యాపారులు చిన్న చిన్న షాపులు, రోడ్డు పక్కన తోపుడు బండ్లు, బట్టి కొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని, అండర్ పాస్ తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, చిరు వ్యాపారులు సుమారు 500 కుటుంబాలు, ఆయా షాపులలో పనిచేసే మందితో కలిపి వెయ్యి కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. తిరుమలగిరి అభివృద్ధికి అడ్డుకట్ట వేయకుండా ఉండాలని ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో హైవే రోడ్డు నిర్మాణం అధికారులకు విన్నవించి నిరసనలు చేపడు తామని వారన్నారు. అండర్ పాస్ కాకుండా, తెలంగాణ చౌరస్తాలో రోడ్డు నిర్మాణం చేసి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, లేకుంటే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి వెళ్లాలని ప్రజల అభిప్రాయం కూడా అదే ఉందని చెప్పారు. ప్రజాభి ప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్ లేకుండా బైపాస్ రోడ్డును తీసుకుని, లేదా ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్,కందుకూరి సోమన్న మాదిగ, కందుకూరి ప్రవీణ్, శ్రీనివాస్, కొత్త గట్టు మల్లయ్య, వై దీన దయాల్, ఎం యాదగిరి, మూల రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, , సుంకరి జనార్ధన్ భాస్కర్, మధు, నాని, , అనగందుల మల్లేష్ అరిగే సాయిలు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 24-09-2024

నేడు తెలంగాణ రేషన్ డీలర్ల హక్కుల పరిరక్షణ బహిరంగ సభను విజయవంతం చేయండి

రేషన్ డీలర్లను తెలంగాణ ప్రభుత్వ పరిధిలో తీసుకురావాలి

రేషన్ షాపుల ద్వారా గతంలో 9 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసేది..

ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నాం

రేషన్ షాపులను మినీ బజార్ గా ప్రభుత్వం మార్చాలి

హమాలీల ఖర్చు..బియ్యం తరుగు,గోనె సంచుల ఖర్చులను డీలర్లే భరిస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం తమ దీర్ఘకాలిక సమస్యలను సానుకూలంగా పరిష్కరించి డీలర్లను ఆదుకోవాలి

డీలర్లకు నెలకు 5000 గౌరవ వేతనం మంజూరు చేయాలి

తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ నాయకులు ఎలాగల రాజయ్య పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలోని 17,200 రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య రాష్ట్ర ప్రభుత్వంతో కోరారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులో రాష్ట్రస్థాయి పౌరసరఫరాల రేషన్ డీలర్ల హక్కుల సాధన బహిరంగ సభను నిర్వహించబోతున్నామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలాగల రాజయ్య సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో డీలర్లు ఎదుర్కొన్న 22 డిమాండ్ల పరిష్కారం కోరుతూ మూడు నెలలపాటు అప్పట్లో నిరవధిక సమ్మెకు దిగామని, ఐనప్పటికీ నాటి నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి తమ సమ్మెను ఉక్కు పాదంతో అణిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. నాడు నిర్వహించిన నిరవధిక సమ్మెనాటి మూడు నెలల డీలర్ల కమిషన్ కూడా కెసిఆర్ ప్రభుత్వం చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో ప్రజలసంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసేదని. ప్రస్తుత పరిస్థితులలో కేవలం తాము కేవలం బియ్యం మాత్రమే ప్రజలకు అందజేస్తున్నామని రాజయ్య వివరించారు. అద్దె షాపులలో ఉంటూ, తమ దుకాణాల దగ్గర బియ్యం లోడ్ లారీల నుండి దిగుమతి చేసుకొనే అమాలీల ఖర్చుతో పాటు బియ్యం తరుగు ఖర్చు, గోనె సంచుల ఖర్చులను డీలర్లే భరించుకోవాల్సి వస్తుందని, ఏత వాత ప్రతి డీలర్‌కు నెలకు కేవలం 8000 వేల రూపాయల కమిషన్ కూడా రావటం లేదని రాజయ్య ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేందుకు తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ డీలర్లదరు ముక్కుమ్మడిగా కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ అనుసరిస్తున్న తరహాలో రేషన్ డీలర్లకు ప్రభుత్వం పరిధిలో తీసుకు రావాలనిలిఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర పౌరసరాల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో కోరనున్నామని ఆయన తెలిపారు. అంతేగాక రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా చొరవ తీసుకోవాలని రాజయ్య కోరారు. ఇది ఇలా ఉండగా లిరేషన్ షాపులను మినీ బజార్లుగా రాష్ట్ర ప్రభుత్వం మార్చి అన్ని వస్తువులను ప్రభుత్వ ఆధీనంలో విక్రయించేందుకు ప్రభుత్వం కృషి చేసినట్లయితే రేషన్ డీలర్లు తమ మనుగడను సాధించుకోగలుగుతారని తెలిపారు.లిఅంతేగాక రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో వెల్లడించిన హామీ మేరకు, స్థానిక సంస్థల ఎన్నికలలోపు ప్రతి డీలర్ కు ప్రతినెల 5000 రూపాయల గౌరవ వేతనంతో పాటు 300 రూపాయల సముచితమైన కమిషన్ చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వంతో కోరనున్నానని ఆయన వివరించారు. మంగళవారం పటాన్ చేరువులో నిర్వహించబడు రాష్ట్ర స్థాయి రేషన్ డీలర్ల హక్కుల సాధన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లుగా విధులు నిర్వహిస్తున్న 17 200 రేషన్ డీలర్లు పాల్గొననున్నారని ఏలిగల రాజయ్య తెలిపారు.

రూ.500 బోనస్

(మొదటి పేజీ తరువాయి)..

ఆధ్వర్యంలో 2,102 సెంటర్లు, ఇతరుల ద్వారా మరో 541 సెంటర్లు.. మొత్తం 7,139 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు, రైస్ మిల్లుల్లో పాత ధాన్యం నిల్వలున్న నేపథ్యంలో 40 లక్షల టన్నుల ధాన్యం నిల్వచేయటానికి గోదాములను కూడా ఏర్పాటు చేశారు. సాధారణంగా ఖరీఫ్ ధాన్యం సేకరణ అక్టోబరు చివరి వారం నుంచి మొదలవుతుంది. అయితే, ముందస్తుగా వరి నాట్లువేసి, వరి కోతలు ముందుగా జరిగే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ప్రైవేటు ట్రేడర్లు రైతులను మోసం చేయకుండా అక్టోబరు మొదటి వారం నుంచే ధాన్యం సేకరణ ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబరు మొదటి వారంలోప్రారంభమై... జనవరి నెలాఖరు వరకు ధాన్యం సేకరణ జరగనుంది. ఖరీఫ్‌లో సాగుచేసిన మొత్తం 60.39 లక్షల ఎకరాల వరి విస్తీర్ణంలో.. 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాలు వేయగా 88.09 లక్షల టన్నుల సన్న ధాన్యం దిగుబడి వస్తుందని, 23.58 లక్షల ఎకరాల్లో రైతులు దొడ్డు రకాలు సాగుచేయగా.. 58.18 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. దొడ్డు రకాలను కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కు కొనుగోలు చేయనున్నారు. 2024-25 సీజన్‌కు గాను వరి ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2,300, ఏ-గ్రేడు ధాన్యానికి రూ.2,320 చొప్పున మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ ఎమ్మెస్పీ కంటే సన్నాలకు క్వింటాలుకు రూ.500 అదనంగా బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఆ నిర్ణయాన్ని అమలు చేయనుంది. ఈ లెక్కన సన్నరకాలకు క్వింటాలుకు రూ.2,800 వరకు ఉంటుంది.

కరడుగట్టిన అంతర్ రాష్ట్ర

కరెంటు వైర్ దొంగల అరెస్ట్

రూ.2,73 లక్షల నగదు, రూ. 35 లక్షల రూపాయల సొత్తు..

2 ఏరీటిగా కార్లు, ఆటో, స్పానర్ కట్టర్స్ టూల్స్, 8 మొబైల్స్ స్వాధీనం

ఏం.రాజేష్ చంద్ర రాచకొండ భువనగిరి జిల్లా డిసిపి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో కరుడుగట్టిన బీహార్, ఝారండ్ రాష్ట్రాలకు చెందిన అంతర్ రాష్ట్ర దొంగలను నాటకీయ ఫక్కీలో అరెస్ట్ చేసినట్లు భువనగిరి డిసిపి ఏం రాజేష్ చంద్ర తెలిపారు. ఆదివారం భువనగిరి టిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి ఎం రాజేష్ చంద్ర తో పాటు సిహెచ్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ భువనగిరి, మల్కాజ్ గిరి రాచకొండ పోలీస్ పరిధిల్లో విద్యుత్ వైర్లు, రాగి తీగలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి వాటిలో ఉన్న రాగి వైర్లను దొంగిలించు కుంటూ 46 కేసుల్లో నిందితులుగా ఉన్న ఎనిమిది మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను వ్యూహాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం పోలీసులు పట్టుకొని చరిత్ర సృష్టించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన ముఠా నాయకుడు విక్రమ్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో మహేందర్ రాయ్, శ్రవణ్ మహెూతో, ప్రదీప్ కుమార్, మిశ్రా, రాజ్ కుమార్ రాయ్, రాజ్ కుమార్ సింగ్, గోవింద్ మండల్ ఝారండ్ రాష్ట్రానికి చెందిన అమిత్ రాజు అనువారలు కూలీ పనుల కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటూ హార్డ్వేర్ షాప్ లలో పనిచేస్తూ మేడ్చల్ మల్కాజ్ గిరి, జీడిమెట్ల ప్రాంతాలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా రాచకొండ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ల పరుదులలో ప్రజలకు అనుమానం రాకుండా సంచరిస్తూ ముందుగానే ఎంచుకున్న ప్రాంతాలలో రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతుండే వారని భువనగిరి డిసిపి ఎం సతీష్ చంద్ర వివరించారు. ముఖ్యంగా వీరు పగటి పూట మారుమూల ప్రాంతాలలో ముందస్తుగా ఎంచుకున్న ప్రాంతాలలో తిరుగుతూ వారికి అనువైన ప్రాంతాలను ముందుగానే ఎంపిక చేసుకునే వారని తెలిపారు. జనసంచారానికి 3 నుండి 5 కిలోమీటరు దూరంలో ఉన్న అనువైన ప్రాంతాలను చేరుకొని, వారి వెంట తీసుకెళ్లిన మధ్యాన్ని సేవించి, సమీప ప్రాంతాల్లోని హెూటల్లో భోజనం చేసి గ్యాంగ్ కార్మికుల్లాగా కాలి నడకన పోయి ఆయా ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులలో నిద్రించేవారిని డిసిపి తెలిపారు. అర్ధరాత్రి కాగానే ఎంచుకున్న ప్రాంతాల్లోని విద్యుత్ స్తంభాల నుండి అల్యూమినియం తీగలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల రాగి తీగలను కత్తిరించి వారి వెంట ఉన్న టూల్స్ ద్వారా ముక్కలు ముక్కలు చేసి వాహనాలలో తరలించి జీడిమెట్ల ప్రాంతంలోని స్క్రాప్ షాప్ లలో విక్రయించేవారని డిసిపి వివరించారు. అంతేగాక ముఖా నాయకుడైన విక్రమ్ కుమార్ సింగ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లను మార్చడంలో, తొలగించడంలో అనుభవం కలిగి ఉన్నవాడని, ఈ మేరకు ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ నుండి రాగి తీగలను విద్యుత్ స్తంభాల నుండి దొంగిలించిన అల్యూమినియం వైర్ దొంగలించేందుకు చేస్తున్న వ్యూహరచనకు తన సహచర ముఠా దొంగలు అందుకు అంగీకరించే వారిని తమ విచారణలో తేలిందని తెలిపారు. దొంగిలించిన సొమ్మును రవాణా చేసేందుకు రెండు మారుతి కార్లు, ఆటో ట్రాలీని అద్దెకు తీసుకున్నట్లు తమ వివరించారణలో తేలిందని. అందుకు గాను సెల్ఫ్ డ్రైవింగ్ కారును దొంగల ముఠా అద్దెకు తీసుకొని దొంగతనాల ద్వారా లభించిన సొత్తును విక్రయించుకునేందుకు ఉపయోగించుకునే వారని తెలిపారు. మీరందరూ గత సంవత్సరం కాలంగా యాదాద్రి భువనగిరి, మల్కాజ్ గిరి ప్రాంతాల్లోని 46 పోలీస్ స్టేషన్ల పరిధిలో చాకచక్యంగా దొంగతనాలకు పాల్పడుతూ సోమవారం తెల్లవారుజామున బొమ్మలరామారం మండలం చీకటిమామిడి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా అంతర్ రాష్ట్ర బీహార్ జారండ్ దొంగల ముఠా అనుమానాస్పదంగా వాహనాలలో ఈ సి ఐ ఎల్ వైపు మరో దొంగతనానికి పాల్పడేందుకు వెళ్తుండగా బొమ్మలరామారం ఎస్ ఐ నేతృత్వంలో పోలీసులు చాకచక్యంగా వెంబడించి 8 మంది మూట సభ్యులను అరెస్ట్ చేసినట్లు బిజెపి రాజేష్ చంద్ర తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను పట్టుకోవడంలో భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా మార్గదర్శకత్వం చేయడంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి 46 కేసుల్లో ఉన్న నిందితులను పట్టుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈ మీడియా సమావేశంలో డిసిపి రవి కిరణ్ రెడ్డి భువనగిరి డివిజన్ ఏసిపి ఎం ప్రభాకర్ రెడ్డి, భువనగిరి రూరల్ సిఐ డి శ్రీశైలం, ఎస్ఐ పోలీస్ జి శ్రీనివాస్ లతో కూడిన బృందంలో బొమ్మలరామారం హెడ్ కానిస్టేబుల్ రాజు, పిసి ఎండి మహబూబ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా టీఎస్పీడీసీఎల్ విద్యుత్ అధికారులు వారి వారి ప్రాంతాల్లో విద్యుత్ అల్యూమినియం వైర్లు, ట్రాన్స్ ఫార్మర్లు దొంగలు దొంగలించుకొని పోకుండా నిఘా వేసి ఉంచాలని, గమనించి సమీప ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల అధికారులకు తెలపాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాచకొండ డిసిపి ఎం రాజేష్ చంద్ర తెలిపారు.

ఆల్ టైమ్ హైలో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఆల్ టైమ్ గరిష్ఠం వద్ద ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్బీఐ, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా వంటి హెవీ వెయిట్ బ్యాంకుల దూకుడుతో సూచీలు ఆల్ టైమ్ గరిష్ఠం వద్ద స్థిరపడ్డాయి. సెన్సెక్స్ 384 పాయింట్లు లాభపడి 84,928కి చేరుకుంది. నిఫ్టీ 148 పాయింట్లు ఎగిసి 25,939 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 85 వేలకు, నిఫ్టీ 26 వేలకు కొద్ది దూరంలో నిలిచాయి. లార్జ్ క్యాప్‌తో పోలిస్తే మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్ లో భారీ కొనుగోళ్లు కనిపించాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 503 పాయింట్లు ఎగిసి 60,712 వద్ద, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ 216 పాయింట్లు లాభపడి 19,548 వద్ద ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఆటో, పిఎస్‌యూ బ్యాంకు, ఫిన్ సర్వీసెస్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్, రియాల్టీ, ఎనర్జీ, ఇన్‌ఫ్రా రంగాలు లాభాల్లో ముగిశాయి. ఐటీ సూచీలు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 30 ప్యాక్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌యూఎల్, అల్ట్రా టెక్ సిమెంట్, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఎన్‌టీపీసీ, నెస్లే టాప్ గెయినర్లు కాగా, ఐసీఐసీఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏషియన్ పేయింట్స్, టెక్ మహీంద్రా, విప్రో, హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎల్ అండ్ టీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్ టాప్ లూజర్లుగా నిలిచాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 2,385 షేర్లు లాభాల్లో, 1,728 షేర్లు నష్టాల్లో ముగియగా, 120 షేర్లలో ఎలాంటి మార్పులేకుండా ముగిశాయి. ట్రేడింగ్ సెషన్ ముగిసే సమయానికి బిఎస్ఈ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 476 లక్షల కోట్లకు పెరిగింది.

పార్టీలు వేరైనా మాది ఒకే కుటుంబం: శరద్ పవార్

ముంబై: కుటుంబపరంగా తాను, తన అన్న కుమారుడు అజిత్ పవార్ ఒకటేనని, కాని ఆయన వేరే రాజకీయ పార్టీకి సారథ్యం వహిస్తున్నారని మాజీ కేంద్ర మంత్రి, ఎన్‌సిపి(ఎస్‌పి వర్గం) అధ్యక్షుడు శరద్ పవార్ వ్యాఖ్యానించారు. కోస్తా కొంకణ్ ప్రాంతంలోని చిప్లున్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీసం కుటుంబంగా తామిద్దరం ఒకటిగానే ఉన్నామని చెప్పారు. మళ్లీ వారిద్దరూ ఒకటి కావాలంటూ రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న డిమాండ్లను విలేకరులు ప్రస్తావించగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గే ఏడాది జులైలో తన బాబాయ్ నుంచి వేరుపడి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే గత కొద్ది రోజులుగా ఆయన అధికార కూటమిలో కొనసాగడంపై ఊహాగానాలు సాగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో బారామతి నియోజకవర్గంలో తన సోదరి సుప్రియా సూలెపై తన భార్య సునేత్ర పవాత్‌ను నిలిపి తప్పు చేశానంటూ అజిత్ పవార్ ఇటీవల చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా ఇప్పుడు ఆయన(అజిత్ పవార్) వేరే పార్టీలో ఉన్నారని, వేరే పార్టీ తీసుకున్న నిర్ణయాలపై తానేమి మాట్లాడగలనని శరద్ పవార్ అన్నారు. కాంగ్రెస్, శివసేన(యుబిటి), ఎన్‌సిపి(ఎస్‌పి)తో కూడిన ఎంవిఎ కూటమి తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించిందా అన్న ప్రశ్నకు ఇప్పుడు అది అంత అత్యవసరమైన అంశం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ కాలంలో ఎన్నికలు జరిగినపుడు ప్రధాని అభ్యర్థిగా మొరార్జీ దేశాయ్ పేరును పోలింగ్‌కు ముందు ప్రకటించలేదని ఆయన గుర్తు చేశారు. సమాజ్‌వాది పార్టీ, పీసెంట్స్ అండ్ వెల్ఫేర్ పార్టీ వంటి ఇతర పార్టీలతో కలసి మహారాష్ట్రలో ప్రగతిశీల ప్రత్యాప్రాయ్నాన్ని ఇవ్వాలన్నదే తమ ఎంవిఎ కూటమి ప్రయత్నమని ఆయన తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ కూటమికి అధికారాన్ని ఇవ్వాలని ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్న సమయంలో తిరుమల ఆలయంలో లడ్డూ ప్రసాదాల తయారీలో నాసిరకం నెయ్యిని ఉపయోగించారంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా ఏదైనా తప్పు జరిగి ఉంటే దాంతో సంబంధం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందేనని శరద్ పవార్ స్పష్టం చేశారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066